నేటి దినపత్రిక

18వ వసంతంలోకి..

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

ఆదివారం 3 నవంబరు 2024 పేజీలు 8




## సుపరిపాలన కూటమి ఆశయం

గోతుల్లేని రహదారులు వినియోగంలోకి తేవాలి

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

పనులు ప్రారంభించిన ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

4లో...

# తెలుగుజాతి ఖ్యాతిని చాటుతున్న 'మన ఆంధ్ర'

### న్యూజిలాండ్‌లో ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశనలకు ఘన స్వాగతం

### మంగళవాయిద్యాలతో స్వాగతం, సత్కారం - మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ

### ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు - న్యూజిలాండ్ మంత్రి, ఎంపీలతో ఏలూరి, నరేంద్రవర్మల భేటీ







సూర్యప్రతినిధి, ఒంగోలు

న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, వేగేశన నరేంద్రవర్మలకు మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ సభ్యులు విమానాశ్రయంలో ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. అనంతరం జరిగిన మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ సభకు ఎమ్మెల్యేలను మంగళవాయిద్యాలతో అక్కడి నుంచి ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశన ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు తెలుగుజాతి ఖ్యాతిని చాటు చెబుతున్నారని ప్రశంసించారు. విదేశాలలో ఉద్యోగ వ్యాపార నిమిత్తం వచ్చి అక్కడ కూడా తెలుగు వారందరినీ ఐక్యం చేయడం అభినందనీయమని కొనియాడారు. న్యూజిలాండ్‌లో సైతం తెలుగుజాతి సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ తెలుగుజాతి కోసం చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఎక్కడ ఉన్న తెలుగు ప్రజలంతా కలిసికట్టుగా ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పిల్లలకు సైతం తెలుగుదనం ఉట్టిపడేలా తెలుగు

# విచ్చలవిడిగా ఇసుక దందా

### అధికారుల మెరుపుదాడి - ఘటనా స్థలానికి పోలీసులు

### జెసిబిని వదిలి అక్రమార్కులు పరారీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక మాటున అక్రమ రవాణా అడ్డూ అదుపు లేకుండా విచ్చలవిడిగా కొనసాగుతోంది. శనివారం ఉదయం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు మెరుపుదాడి చేయటంతో ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్న అక్రమార్కులు జెసిబిని వదిలి పారిపోయారు. వేటపాలెం రైల్వే బ్రిడ్జి పక్కన రైల్వే ట్రాక్ వెంబడి అసైన్డ్ భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్న విషయమై సెప్టెంబర్‌లో సీఎంకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇసుక తవ్వకాలకు సంబంధించి అంచనాలు వేయడం జరిగింది. అయితే అప్పట్లో ఇసుకాసురులపై క్రిమినల్ చర్యలు చేపట్టని కారణంగా ఇప్పటికీ అక్రమ మైనింగ్ కొనసాగుతోంది. శనివారం ఉదయం విశ్వసనీయ సమాచారం అందుకున్న వేటపాలెం తహశీల్దార్ పార్వతి తన సిబ్బందితో అక్రమ మైనింగ్‌పై ఆకస్మిక దాడి చేసి జెసిబిని స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. ఒకవైపు






రెవెన్యూ మరోవైపు పోలీస్, మైనింగ్ అధికారులు సంఘటన స్థలానికి రావడంతో అక్రమదారులు జెసిబిని తరలించే ప్రయత్నం చేశారు. తహశీల్దార్ పార్వతి తన సిబ్బందితో పాటు పోలీసు సహకారంతో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న జెసిబిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. గతంలో విచారణ జరుగుతుంది అందిన ఫిర్యాదులపై విచారణ జరుగుతున్న రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారుల అలసత్వం కారణంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక ముసుగు లో ఇసకాసురులు గత పది రోజులుగా పెచ్చరిల్లిపోతున్నారు. ప్రభుత్వ భూముల్లో అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నప్పటికీ, సదరు భూముల్లో తాత్కాలిక పట్టాలు పొందిన వ్యక్తులను, వారి ద్వారా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించకపోవడం, అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే వేటపాలెం తహసీల్దార్ పార్వతి రెవిన్యూ సిబ్బందితో, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి సకాలంలో వెళ్లి జెసిబి స్వాధీనం చేసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





# రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

### రెండు నెలల్లో దెబ్బతిన్న రోడ్లను గుర్తించి మరమ్మతుల పూర్తికి చర్యలు

### మద్దులూరులో రోడ్డు పనులను ఎమ్మెల్యే బీఎన్‌తో కలిసి ప్రారంభించిన కలెక్టర్

సంతనూతలపాడు, మేజర్ న్యూస్ : మిషన్ పాట్ హోల్ ఫ్రీ - ఏపి (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారంచుట్టడం జరిగిందని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం ఉదయం సంతనూతలపాడు నియోజకవర్గం, సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామంలో మిషన్ పాట్ హోల్ ఫ్రీ - ఎపి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్‌తో కలసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాట్ హోల్ ఫ్రీ రోడ్స్ అనే కార్యక్రమాన్ని అనకాపల్లిలో ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో పాట్ హోల్ ఫ్రీ క్యాంపెయిన్ జరుగుచున్నదని, అందులో భాగంగా సంతనూతలపాడు మండలం, మద్దులూరులో రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ రోడ్లు, ఆర్‌అండ్‌బి రోడ్లు, మున్సిపల్ రోడ్లు జాతీయ రహదారులకు సంబంధించి ఎక్కడెక్కడ గుంతలు పడి దెబ్బతిన్నాయో గుర్తించి రానున్న రెండు నెలల్లో ఒక మిషన్ మోడ్‌లో ఆ గుంతలకు మరమ్మతులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్‌అండ్‌బి రోడ్లకు సంబంధించి వంద పనులకు 13 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. అలాగే మరమ్మతులు చేపట్టాల్సిన పంచాయతీ రాజ్ రోడ్లను కూడా గుర్తించి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడి దెబ్బతిన్న ఆర్ అండ్‌బి, పంచాయతీ రాజ్ రోడ్లన్నింటికి మరమ్మతులు చేపట్టాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ పాట్ హోల్ ఫ్రీ-ఎపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. 20 లక్షలతో మద్దులూరులో మరమ్మతు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మరో రహదారికి 1.10 కోట్లతో మరమ్మతులు రానున్న పది రోజుల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ దేవానందం, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్ ఆదిలక్ష్మి, గ్రామ సర్పంచ్ శైలజ, ఈఈ గోపినాయక్, పజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థి



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు బాపట్ల విజిఆర్ ఎం విద్యాసంస్థల విద్యార్థి మేడిబోయిన పవన్ కళ్యాణ్ రెడ్డి ఎంపికయ్యాడు. గత నెల 28, 29 తేదీలలో కడప జిల్లా రాయచోటిలో జరిగిన అండర్ 17 కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీ య స్థాయిలో ఆడటానికి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఏకైక క్రీడాకారునిగా విజిఆర్ ఎం విద్యార్థి మేడిబోయిన పవన్ కళ్యాణ్ రెడ్డి నిలిచాడని కళాశాల డైరెక్టర్ అంబటి గిరిధర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మేడిపోయిన పవన్ కళ్యాణ్ రెడ్డిని కళాశాల ఆవరణలో విద్యార్థులందరి మధ్య కరతాళ ధ్వనుల మధ్య పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు, శుభాభి నందనలు తెలిపారు.తమ కళాశాలలో చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇచ్చి, ప్రతిభ, క్రీడోత్సాహం ఉన్న వారిని ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నట్లు గిరిధర్ కుమా ర్ వివరించారు.

## నాటు సారా తయారీ కోసం 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారా తయారు చేసిన అమ్మినా చర్యలు తప్పవని నగరం ఎక్సైజ్ సిఐ శ్రీరామ్ ప్రసాద్ హెచ్చరించారు. నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో శనివారం తన సిబ్బందితో మండలంలో దాడులు నిర్వహించగా దిండి పంచాయితీ యే మి లేని వారి పాలెం పదిసర ప్రాంతాలలో నాటు సారా తయారీ కై దాసి ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. అంతేకాక సారా తయారీ కోసం ఏర్పాటుచేసిన బట్టీని కనుగొని ధ్వంసం చేశామని ఆయన తెలిపారు నగరం ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటు సారా కాసినా అమ్మిన మాకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడులలో కానిస్టేబుల్ కే. వెంకటరమణ, పి. శ్రీనివాసరెడ్డి, కే. శ్రీనివాసరెడ్డి, డ్రైవర్ భాస్కర్ రావు, బాపట్ల స్టాప్ ఉన్నారు.

## నేడే స్వాములకు అన్నదానం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం మాలదరించిన స్వాములకు సద్ది నిర్వహించటం చాలా సంతోషంగా ఉంది అని మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి వీరంకి వెంకట శివ ఆధ్వర్యంలో గూడవల్లి శివాలయంలో అన్నదాన కార్యక్ర మం జరుగుతుంది. అదే విధంగా ఈ సంవత్సరం ఆది వారం నుండి 41 రోజులు మాల ధరించిన స్వా ములు అందరికీ సద్ది కార్యక్ర మం జరుగుతుంది ఆయన తెలి పారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సహకరిస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు అనగాని శివప్రసాద్, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి వారి మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గుంటూరు వైద్యశాలలో పింఛన్ అందించిన కుమారి




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీకి చెందిన షేక్ కరీమున్నీసా అనారోగ్య కారణాలతో గత కొంతకాలంగా గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నది.పంచాయితీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు ఆదేశాల మేర నవంబర్ నెల పెన్షన్ను భట్టిప్రోలు ప్రభుత్వ వైద్యశాల ఏఎన్ఎం అయినటువంటి కుమారి గుంటూరు వెళ్లి హాస్పిటల్ లో రూ 15,000 లు ఆమెకు అందజేయడం జరిగినది.

# బాధితులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నంలో రాయల్ మెరైన్ రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కెమికల్ లీకై ప్రమాదానికి గురై హాస్పటల్లో ఉన్న కార్మికులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మనిలాల్ డిమాండ్ చేశారు. శనివారం నిజాంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాధితులను పరామర్శించి మాట్లాడుతూ ఈరోజు ఉదయం రోజు వారి ఉపాధిలో భాగంగా 500 మంది మహిళా కార్మికులు నిజాంపట్నం చుట్టుప్రక్కల మండలంలోని గ్రామాల పేద మహిళలు ఎప్పటిలాగే రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో రొయ్యల ప్యాకింగ్ కు రావడం జరిగిందన్నారు. నైపుణ్యం లేని సూపర్వైజర్ ని యాజమా న్యం ఉపయోగించడం వల్ల అజాగ్రత్త వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయన్నారు ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం అధికార పార్టీ ప్రతినిధికి సంబంధించిన దాని బాపట్ల కీలక నేత అవడంతో బాధితులు భయపడుతున్నారని మనిలాల్ ఆరోపించారు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. కార్మికులకు వెంటనే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వివిధ ప్రజా సంఘాల నేతలు కే .రమేష్ ఎన్. శివశంకర్, పహలాదుడు, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బారక్ పూర్ తిరుగుబాటు అజరామరం



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బారక్ పూర్ తిరుగుబాటు ద్విశతాబ్ది ఉత్సవాలు శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో జరిగాయి. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజా డిబేరో పాల్గొన్నారు. తొలుత బిందీ తివారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంగ్లేయుల ఆరాచకాలకు వ్యతిరేకంగా దేశం జరిగిన మొట్ట మొదటి పోరాటం బారక్ పూర్ తిరుగుబాటు. ఇది భారత స్వాతంత్రోద్యమ పోరాటంలో మహోజ్వల ఘట్టం. ఈ తిరుగుబాటే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాంది ప్రస్తా వనగా నిలిచింది. ఈ తిరుగుబాటు నాయకుడు భింది తివా రిని ఆంగ్లేయులు అతి కిరాతకంగా ఉరితీసారు. ఈ తిరుగు బాటులో అసువులు బాసిన వారందరి రుణం మనం తీర్చు కోలేనిది. వారి త్యాగం నిరూపమానమైనది. బారక్ పూర్ తిరు గుబాటుపై ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిపిన వ్యాస రచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశా రు. ప్రథమ బహుమతిని షేక్ సంజయ్ సుల్తా నా, ద్వితీయ బహుమతిని యు.రూపవతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టరు సోమశేఖర రావు,డాక్టర్ గౌతమి, డాక్టర్ బ్లెస్సి సాగర్, వంకాయలపాటి హరిబాబు, భార్గవ్, చిన భూష ణం, సత్యనారాయణ రాజు ఇంకా విద్యార్థులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు మాజీ సర్పంచ్‌పై రూ.10 లక్షల పరువు నష్టం దావా నమోదు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మాజీ సర్పంచ్ కంభం మరియమ్మ పై రేపల్లె గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పది లక్షల రూపాయలకు పరువు నష్టం దావా కేసు నమోదు చేసినట్లు భట్టిప్రోలు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం తెలిపారు. భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం స్థానిక విలేకరులతో అయన మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో అప్పటి గ్రామ సర్పంచ్ కంభం మరియమ్మ తనపై మరియు మరొక ఇద్దరు గ్రామపంచాయతీ సభ్యుల పట్ల గుంటూరు జిల్లా కోర్టులో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రైవేటు కేసు దాఖలు చేయగా,సదరు కేసు విచారణ అనంతరం 2024 మార్చి నెలలో గౌరవ జిల్లా న్యాయమూర్తి కంభం మరియమ్మ దాఖలు చేసిన ప్రైవేటు కేసు కొట్టివేస్తూ తీర్పు చెప్పినట్లు సాయిబాబా తెలిపారు. తనపై అక్రమంగా పెట్టిన ప్రైవేటు కేసు విచారణలో మరియమ్మ వివా హం అద్దేపల్లి చర్చిలో జరిగినట్లు అంగీక రించినందున, మరియు తమ పేర్లు క్రిస్టియన్ పేర్లుగా న్యాయమూర్తి ముందు అంగీకరించి నందున గౌరవ న్యాయమూర్తి కేసును కొట్టివేసినట్లు సాయిబాబా తెలిపారు. కాగా ఏడు సంవత్సరాల పాటు గుంటూరు కోర్టు చుట్టూ తిరిగి వాయిదాలకు హాజరవుతూ అనేక వ్యయ ప్రయాసలకు గురైనందున, తనను మానసి కంగాపలు ఇబ్బందులకు గురి చేసినందున రేపల్లె కోర్టులో మాజీ సర్పంచ్ మరియమ్మ పై పది లక్షల రూపాయలకు పరువు నష్టం దావా కేసు నెంబర్.259/2024 గా రిజిస్టర్ అయినట్లు,సదరు కేసులో ఈనెల 4వ తేదీన కోర్టుకు హాజరు కావలసిందిగా కంభం మరియమ్మకు సమ న్లు జారీ చేయబడినట్లు సాయిబాబా తెలిపారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ వైద్యశాల




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల ఎన్నో సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉంది. చుట్టుపక్కల గ్రామ ప్రజలు వైద్య పరీక్షలకు వేదికైనా ఈ వైద్యశాలను అధికారులు, నాయకులు కూడా పట్టించుకోని వైనం. శిథిలావస్థలో ఉన్న వైద్యశాల పునర్నిర్మాణానికి అధికారులు దిగివచ్చి నూతన నిర్మాణం చేపట్టాలని, ప్రజలకు మరింత వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక పందిళ్ళ పల్లి వైద్యశాల ప్రాంగణంలో నిరాహార దీక్ష చేపట్టిన స్థానికుడు చెరుకూరి రాంబాబు, పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు మద్దతు తెలిపారు.

# ఎస్ ఎన్ బిటి ఏం టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ



రేపల్లే, మేజర్‌న్యూస్: ఇటీవల చెకుముకి సైన్స్ సంబరాల లో భాగంగా జన విజ్ఞాన వేదిక వారిచే జిల్లా స్థాయిలో నిర్వహించబడిన చెకుముకి టాలెంట్ టెస్టులో ఎస్ ఎన్ బి టి ఎన్ టెక్నో స్కూల్ విద్యార్థులు బహుమతులు సాదిచడం అభినందనీయం అని ఎస్ ఎన్ బి టి యం టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ సుజాత అన్నారు. శనివారం బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రంజిత్ రాజ్ 8వ తరగతి, అఖిల్ 9వ తరగతి, తోఫిక్ 10వ తర గతి విద్యార్థులు పాఠశాలల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రథమ స్థానంలో తదుపరి మండల స్థాయి పోటీలకు ఎంపికై అక్క డ కూడా ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై అక్కడ కూడా అత్యు త్తమ స్థాయిలలో నిలిచారని తెలిపారు. ఈ విధంగా విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని ఇలా సాఫ్ట్ స్కిల్స్‌లో కూడా పట్టును సాధించినట్లయితే భవిష్యత్తు అత్యుత్తమ స్థాయిలలో నిలవ గలుగుతారని ప్రిన్సిపాల్ తెలిపారు. తమ టెక్నోస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించటమే కాకుండా, విద్యా సంబంధిత, విద్యాసంస్కృతిక చైతన్య కార్య క్రమాల్లో కూడా వారు పాల్గొని ప్రతి పను చాటుకునేందుకు చాలా ప్రాధాన్య తను ఇచ్చి ప్రోత్స హిస్తునామని తెలియజేశారు. ప్రతిభకు కారకురాలైన సైన్స్ ఉపాధ్యాయిని అమరత్యను ప్రిన్సిపల్ సుజాత, కరస్పాం డెంట్ ఖాదర్ షరీఫ్‌లు అభినందించారు.

## విద్యార్థుల నైపుణ్యతను వెలికితీస్తున్న ఎంఈఓ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారులు శోభా చంద్, శేష గోపాలం, శనివారం నిజాంపట్నం కుమ్మరిపాలెం, ధర్వాజీ పాలెం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. దర్వాజి పాలెం పాఠశాలలో విద్యార్థులతో బ్లాక్ బోర్డ్ లో ఉన్నా పాఠాలను చదివించి విద్యార్థుల నైపుణ్యతను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల కొరకు వండిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మరియు బావాజీ పాలెం లో ముక్తియార్ ప్రైవేటు పాఠశాలను సందర్శించి ఆపార్ అప్డేట్ పై చూసినా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 శోభ చంద్ తో పాటు ఎంఈఓ 2 శేషగోపాలం ఉన్నారు.

## చిన్నారులకు ఆశీస్సులు తెలిపిన షాలెంరాజు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు గ్రామం బేతేలు పురం లో శనివారం ప్రముఖ పాత్రికేయులు రాయల వినయ్ కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెం రాజు పాల్గొని చిన్నారులకు ఆశీర్వచనాలు అందజే శారు.ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు బహూకరించి ఆశీస్సులు అందజేశారు. ఆయనతోపాటు పలువురు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## కార్తీక మాస పూజలు ప్రారంభం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో శనివారం కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా సాయిబాబా, భవాని శంకర స్వామి, అయ్యప్ప స్వామి పీఠము నందు ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయములోని నాగేంద్ర స్వామి వార్లకు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదముల వినియోగం జరిగినది. కార్తీక మాసం మొత్తం ప్రతిరోజు తెల్లవారు జాము నుంచి భవాని శంకర స్వామి వారికి అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పాల్గొనాలని ఆలయ పూజారి మణికంఠ స్వామి విజ్ఞప్తి చేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, ఏసీ చెంచులు, మండ్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

## బెల్ట్ షాపులపై దాడి, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పెద్ద దోర్నాల వి.మహేష్ తన సిబ్బందితో బెల్ట్ షాప్ పై దాడి చేసి తిరుపతమ్మ అనే మహిళ వద్ద నుండి 21 వాటర్ బాటిల్స్‌ను స్వాధీనపర చుకొని మద్యం బెల్ట్ షాపును సీజ్ చేశారు. కేసు నమోదు చేసినట్లు పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ తెలియచేశారు. రాబడిన సమాచారం ఈ మేరకు ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహించిన అక్రమంగా మద్యం నిలువ కలిగి ఉన్న చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో పెద్ద దోర్నాల ఎస్ఐ వి.మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గీతపై విద్యార్థులకు అవగాహన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: టీవీ, సెల్ల ప్రభావంతో విద్యార్థులకు హిందూ సంప్రదాయంపై అవగాహన లేక విద్యార్థులు తప్పు దోవపడుతున్నారని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మారెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం భగవద్గీత పుస్తకాలను అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందించిన భగవద్గీత పుస్తకా లను విద్యార్థులకు అందజేసి భగవద్గీత, హిందూ సంప్ర దాయం పట్ల ప్రజలకు ఉన్న అవగాహనను విద్యార్థుల కు తెలియజేశారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ పూరి మెట్ల యల్లయ్య మాట్లాడుతూ ఇప్పటి తరంలో చాలా మందికి భగవద్గీత, భారతం, రామాయణం అంటే ఏమి టో తెలియని పరిస్థితిలో ఉన్నారని, వాటిని విద్యా ర్థులు క్షుణ్ణంగా తెలుసుకొని హిందూ సంప్రదాయాలను కాపా డాలని సూచించారు. పాఠశాలలో వందమంది విద్యార్థుల కు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె నిద్రతో నేరాల నియంత్రణ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాపట్లజిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశానుసారం వేమూరు మండలం పెనుమర్రులో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.సచివాలయం వద్ద సీఐ వి.ఆంజనే యులు నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలా పాలు,వివాదాలు,నేరాలు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పల్లె నిద్రతో నేరాలను నియంత్రించవచ్చునని అన్నారు.నేర సంబం ధిత సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు లేదా 100,112 నెంబర్లకు కాల్ చేసి చెప్పాలని సూచించారు. గంజాయి,మద్యం రవాణా,క్రయ విక్రయాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు.రాత్రి బస చేశారు. కార్యక్రమంలో పెనుమర్రు ఉప సర్పంచ్ ఐవి రాజు,టిడిపి నాయకులు మన్నే వేణుగోపాలకృష్ణ ,మహిళా పోలీస్ డి లావణ్య గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# 35 మంది కార్మికులకు అస్వస్థత

### బాధితులకు అండగా ప్రభుత్వం: కలెక్టర్





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయితీ గోకర్ణమఠంలోని రాయల్ మెరైన్ ప్రాసెసింగ్ రొయ్యల కంపెనీలో శనివారం ఒక్కసారిగా విషవాయువులు లీక య్యాయి. కంపెనీలో పని చేస్తున్న 35మంది మహిళ కార్మి కులు అస్వస్థతకు గురయ్యారు. కొంతమందిని నిజాం పట్నం, మరికొంతమంది పిట్లవానిపాలెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే నిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశారు. ఈసందర్భంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. కలెక్టర్ వెంకట్ మురళీకృష్ణ, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ హుటాహుటిన నిజాంపట్నం సందర్శించి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్ మురళీకృష్ణ మాట్లాడుతూ నిజాంపట్నం రాయల్ మెరైన్ కంపెనీలో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. అనేక ప్రాంతాల నుండి పొట్టకూటి కోసం రొయ్యల కంపెనీ లో పని కోసం వచ్చి హాస్టల్ పాలయ్యారని ఆయన ఆవే దన చెందారు. క్లోరిన్, యసీడ్, క్లోపాయిల్, డబ్బాలు కంపెనీలో ఉండటంతో విషవాయువుల పెద్ద మొత్తంలో ఒక్కసారిగా కిందపడిమంటలు చెలరేగటంతో మంటలు ఆర్పేందుకు సిబ్బంది వాటిపై నీళ్లు చల్లగా పొగలు వ్యాపిం చాయి. పొగతో నిండిపోవడంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. మరి కొంతమంది కార్మికులు వాసన పీల్చి స్పృహతప్పి అస్వస్థకు గురయ్యారు. 35 మందిలో ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించినట్లు తెలిపారు. రాయల్ మెరైన్ ఫ్యాక్టరీను పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బంది సంఘటన వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో రామలక్ష్మి, అనగాని శివప్రసాద్, పంతాని మురళీధర్ రావు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, నిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, తాసిల్దార్ షాకీర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు ఓగిబోయిన వెంకట్ యాదవ్, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, జిల్లా ఆరోగ్య వైద్యాధికారులు డి ఎం హెచ్ వో, డిసి, ఎంపిటిసి నాజర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డిప్ డ్రా విజేతలకు బహుమతులు ప్రదానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక తిరుమల బజాజ్ షోరూం నందు దసరా నెలలో టూ వీలర్ కొనుగోలు చేసిన కస్టమర్లకు లక్కీ డ్రా కూపన్‌ను అందచేశారు. తాలూకా సిఐ అజయ్ కుమార్ చేతుల మీదుగా నిర్వహించిన లక్కీ డ్రాలో గిద్దలూరు బజాజ్ షోరూంకు చెందిన కోని కాశిమ నాయుడుకు మొదటి బహుమతి టివిని సిఐ చేతుల మీదుగా, రెండవ బహుమతి సంతమాగులూరు బ్రాంచ్‌కి చెందిన యం.సాంబశివరావుకు తిరుమల గ్రూపు యండి కోకా శ్రీధర్ గ్రైండర్‌ను, మూడవ బహుమతిగా చీమకుర్తి బ్రాంచికి చెందిన సిహెచ్ శ్రీనివాసరెడ్డికి కూలర్‌ను దర్శి పట్టణానికి చెందిన సబ్ డీలర్ అంజిరెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా తాలూకా సిఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ తిరుమల గ్రూపు 18 సంవత్సరాలుగా వినియోగదారులకు సేవలందిస్తున్నదని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరులో ఉపాధి హామీ గ్రామసభ మొక్కుబడిగానే

- గ్రామ ప్రజలకు అవగాహన కరువు
- వార్డ్ నెంబర్లు సమాచారం లేదు
- అధికారులు అతి నిర్లక్ష్యం
- పాత్రికేయులకు సమాచారం ఇవ్వని అధికారులు




పిట్లలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామ సచివాలయం వద్ద శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామసభను ఇటు ఎన్ ఆర్ జి ఎస్ ఉపాధి హామీ పథకం అధికారులు ఇటు గ్రామ పంచాయతీ అధికా రులు మొక్కుబడిగా తూతూ మంత్రంగానే నిర్వహించారుఈ గ్రామ సభ పైగ్రామంలో కనీసం దండోరా అవగాహన కల్పించలేదు ఇటు గ్రామ ప్రజలకు కానీ వార్డు నెంబర్లకు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారుల కనుస న్నాల్లోనే తూతూ మంత్రంగా నిర్వహించి చివరికి చేతులు దులుపుకున్నారు. అంటే అధికారులు పనితీరుకు అతి ఉత్సాహానికి అద్దం పడుతుంది.ఈ విషయంపై ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివరావును వివరణ కోరగా గ్రూపులో మెసేజ్ పెట్టామని గ్రామ సభ పై గ్రామాల్లోని (మేట్లకు) గ్రూప్ లీడర్లకు మాత్రమే తెలియ పరిచాము అందరూ మన వాళ్లే కదా అని చేతులు దులుపు కొన్నాము అన్నారు.ఈ విష యంపై పంచాయతీ కార్యదర్శి ఆట్ల పద్మావతి నీ వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె ఫోన్ కాల్ తీసి మరల ఫోన్ కట్ చేశారు. తర్వాత అందుబాటులోకి రాలేదు.ఈ విష యంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ ను వివరణ కోరగా ఆయన వెంటనే స్పందిస్తూ గ్రామ సభపై గ్రామ ప్రజలకు వార్డు నెంబర్లకు తెలియ చేయవలసిన బాధ్యత ఉందన్నారు.ఈ విషయంపై ఏపీఓ సుభాషిని పంచాయతీ కార్యదర్శి పద్మావతిని వివరణ అడుగుతానని ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తాను అన్నారు.

# యలమందకి అన్నా రాంబాబు నివాళి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద యాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని మొద్దులపల్లి గ్రామానికి చెందిన చప్పిడి యలమంద అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు చప్పిడి యలమంద మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## గణిత శాస్త్రంలో డాక్టరేట్ పొందిన పరాల సుబ్రహ్మణ్యం



చీమకుర్తి, మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వ విద్యాలయం నుండి అనువర్తిత గణితశాస్త్ర పరి శోధకుడు చీమకుర్తి పట్టణానికి చెందిన పరాల వెంకట సుబ్రహ్మణ్యంకు యోగి వేమన విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రధానం చేసింది.. అనువర్తిత గణిత శాస్త్ర (అప్లైడ్ మ్యాథ్స్) విభాగంలో ఆచార్యులు ప్రొఫెసర్ జి.కాత్యాయని పర్యవేక్షణలో "కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్టర్ ట్రాన్స్ఫర్ ఫ్లో ఆఫ్ నానోఫ్లూయిడ్స్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ప్రొఫెసర్. కె.ఎస్.వి.కృష్ణా రావు ప్రకటించారు. పరాల వెంకట సుబ్రహ్మణ్యం యమ్.ఎస్.సి గణితశాస్త్రం ఆంధ్ర యూనివర్సిటీలో చదివి రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష స్లెట్ క్వాలిఫై అయ్యారు. ఈ అప్లైడ్ మ్యాథ్స్ పరిశోధన వలన ఆటో మొబైల్ పరిశ్రమ, రసాయన పరిశ్రమ మురుగునీరు శుద్ధీకరణలో అనేక అనువర్త నాలను (ఉపయోగాలు) కలిగి ఉన్నది.

## చురుగ్గా పశుగణన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో పశుగణన కార్యక్రమం చురుగ్గా సాగు తుంది. 21వ పశుగణనలో భాగంగా పశు గణన సర్వే చేపట్టారు. గత నెల 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు ఈ కార్యక్రమం జరగనున్నది. మండలంలో 54 వేల జనాభా నుంచి వివరాలు సేకరిం చనున్నారు. దీంతోపాటు వ్యవసాయ పరికరాలు గురించి సమాచారం తీసుకుం టారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని కుటుంబాలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పశు సమర్ధ శాఖ రంగాన్ని మెరు గుపరచడానికి ఈ గణన దోహదప డుతుంది. అందుకు అవసరమైన నిధులు పథకాల రూపకల్పనకు పశు గణన ఉపయోగపడుతుంది ఇందుకు సంబ ంధించి మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటులుచేశారు.

పశుగణనకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. గేదెలు గొర్రెలు కోళ్లు పక్షులు పందులు ఒగైరా 16రకాల జంతువుల వివరాలను సేకరిస్తారు. సద్వినియోగం చేసుకోవాలి పశువులు పాడి పరిశ్రమకు సంబంధించి పశు పోషకులు అవకాశాన్ని సద్వినియో గపరచుకోవాలని పశు సంవర్ధక శాఖ డాక్టర్ తిరుమలరెడ్డి తెలిపారు.

## పేస్‌లో అవగాహన సదస్సు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు గ్లోబల్ డిగ్రీస్ కన్సల్టెన్సీ వారు విదేశీ విద్యపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి గ్లోబల్ డిగ్రీస్ కన్సల్టెన్సీ తరఫున మిస్టర్ మీనా కుమార్ హాజరయ్యి విదేశీ విద్యకు కావలసిన అర్హతలను, విదేశీ విద్య అవకాశాలు, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, కాలేజ్ లెవెల్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ కే.రూప అక్కేష్, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# రోడ్ల నిర్మాణానికి కార్యాచరణ ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితికి దారి తీసిన రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యాచరణతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మిషన్ పార్ట్ హోల్ ఫ్రీ ఏపీ గుంతలు రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో రూ 20 లక్షలతో నిర్మించనున్న జంపని-మూల్పూరు రహదారి నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు 10 కిలోమీటర్లు ప్రయాణించలేని పరిస్థితిలో రోడ్లు దాపురించాయన్నారు.గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రోడ్ల నిర్మాణం చేపట్టక అధ్వాన్న రహదారులుగా,గుంతల మయంగా తయారయ్యాయని విమర్శించారు, అటువంటి పరిస్థితుల నుండి రహదారులను పునర్నిర్మాణం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి విడతగా రూ 800 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం



రాష్ట్రాన్ని పూర్తిగా ఆర్థికంగా దివాలా తీయించిందని అ పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు పనిచేస్తున్నారని తెలియజేశారు.జనవరి నాటికి రాష్ట్రంలో అన్ని రోడ్లు మరమ్మత్తు పనులు చేయటం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులను పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి పాలెంరాజు, మాజీ జెడ్పిటిసి శరణు గిరి రాజేంద్రప్రసాద్, మొవ్వ శ్రీనివాసరావు,దాది లక్ష్మణరావు, జనసేన పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# గుంతలు రహిత రాష్ట్రమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిద్దేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరంలో గుంతలు లేని రోడ్లు సాధనగా ప్రభుత్వం ముందడుగు అనే కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే ఆర్ అండ్ బి అధికారులతో కలిసి శనివారం ముందడగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైకాపా పాలనలో ఒక్క తట్ట మట్టి పోసిన పాపాన పోలేదన్నారు. గత 5 ఏళ్ళల్లో ప్రజలు ప్రయాణం చేసేందుకు నరక యాతన పడ్డారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఆ కష్టాలు తొలగించేందుకు అడుగులు వేస్తు



దన్నారు. దీనికోసం 826 కోట్లతో బడ్జెట్ కేటాయించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఎపిటీఎఫ్ నాయకుల విరాళం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కనిగిరి ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి మండలానికి చెందిన ఎపిటీఎఫ్ నాయకులు 30వేల రూపాయల నగదును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి అందజేశారు. శుక్రవారం సాయంత్రం కనిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని కలిసి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఎపిటీఎఫ్ సి.ఎస్ పురం మండలశాఖ తరుపున విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిటీఎఫ్ నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర ను కలిసినవారిలో మండల ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్



రసూల్, జి.వెంకటేశ్వర్లు, పి.మాలకొండయ్య, కె.రామ్మోహన్, షేక్ హుస్సేన్, కె.వి.సుబ్బయ్య, జి.హరి బాబు, పి.గోపాలకృష్ణ, యం.రాములు, చిందె శ్రీనివాసులు, ఏ.హజరత్ రెడ్డి, ఓ.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# డీఆర్సీ సమీక్షపై అధికారులతో కలెక్టర్ సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం ఈనెల 5వ తేదీన ఉన్నందున ముందస్తుగా జిల్లా అధికారులతో శనివారం స్థానిక కలెక్టర్ కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో బాపట్ల జిల్లాలోని తీర ప్రాంతాలన్నిటిలో విస్తృతంగా మొక్కలు నాటి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. పచ్చదనం, పరిశుభ్రత పాటించేలా డ్వామా, అటవీ, పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మార్గ నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ప్రాంతాలకు సమంగా ఉండేలా చూడాలన్నారు. ఇకనుండు గుంతల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. జిల్లాలో పంట కాల్వల మరమ్మతులకు మంజూరైన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కెడబ్ల్యూడి, ఎన్ ఎస్ పి కింద జిల్లాకు మంజూరైన రూ.14 కోట్లతో పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాకు 50,415 గృహాలు మంజూరు కాగా, 16,362 గృహాలు పూర్తయ్యాయన్నారు. వంద రోజుల్లో 3,064 గృహాలను డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేయాలన్నారు. 19,790 ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులకు నిలిచిన నిధులను ఇవ్వడానికి సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. టిడ్కో గృహాల నిర్మాణంపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి నివేదించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నింటిలోని ప్రతి ఇంటికి తాగునీటిని



పుష్కలంగా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ప్రాథమిక అవసరాలైన వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 14,603 మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 4,433 మరుగుదొడ్లు నిర్మించడంపై ఆరా తీశారు. సత్వరమే ఈ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన రూ.42.8 కోట్ల నిధులతో 1,197 పనులు ప్రారంభించాలన్నారు. గ్రామ పంచాయితీలలో చెత్త సంపద కేంద్రాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. గ్రామాలలో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేసినా, చెత్తను డంపింగ్ చేసి కాల్చినా అధికారులే బాధ్యులవుతారన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలన్నారు. అన్నా క్యాంటీన్ల సమర్థంగా నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, చీరాల మున్సిపల్ కమిషనర్ గైర్హాజరుపై ఛార్జ్ మెమో ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సి పి ఓ శ్రీనివాసరావు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నరకానికి తలపిస్తున్న రోడ్లుకు విముక్తి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పని చెస్తునదాని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అస్తవ్యస్తంగా నరకాన్ని తలపిస్తున్న రహదారులకు కూటమి ప్రభుత్వం మరమ్మత్తులకు శ్రీకారం చుట్టి చక్కటి ప్రయాణానికి బాటలు వేస్తుంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తుల కార్యక్రమంలో భాగంగా శనివారం దర్శి పట్టణంలోని గడియార స్థంభం నుండి అద్దంకి వెళ్లే రహదారులకు మరమ్మత్తులు కార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రోడ్లను నిర్లక్ష్యం చేశారని డాక్టర్ లక్ష్మీ విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి సంక్షేమం పేరుతో దోచుకొని రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆమె విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయమైన తట్ట మట్టి కూడా పోసిన పరిస్థితులు లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మన దర్శి నియోజకవర్గంలో 234 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లలో అనేక రోడ్లు గుంతలు బడి అధ్వానంగా వైసీపీ విధ్వంసానికి అద్దం పడుతున్నాయి. అందుకే ఇప్పుడు



మన కూటమి ప్రభుత్వం మన నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతులకు తొలి విడత రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. రెండో విడత మరో 360 కోట్లు నిధులు మంజూరు చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆర్ అండ్ బి శాఖమాత్యులు బిసి జనార్దన్ రెడ్డికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సీనియర్ టిడిపి నాయకులు కలవ కొలను చంద్రశేఖర్, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుంతల పడ్డ రోడ్లకు మరమ్మత్తులు: గొట్టిపాటి లక్ష్మి

కురిచేడు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో రోడ్లపై గుంతలు నింపటంలో నిర్లక్ష్యం వహించడం వలన అనేక రకాల ప్రమాదాలకు సరిచూడాల్సిన పరిస్థితి ప్రయాణికులు. ప్రయాణికులు రాకపోకల్లో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ విషయాన్ని గుర్తించిన టిడిపి ప్రభుత్వం తమ అధికారంలోకి రాగానే వాటిపై దృష్టి సాధించింది. రోడ్ల నిర్మాణం చేపట్టింది. అది పూర్తి అయ్యేలోపు కూడా ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండటానికి కోసం యుద్ధ ప్రాతిపదికగా రోడ్లపై ఏర్పడిన గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర మొత్తం ప్రారంభించింది. అందులో భాగంగా కురిచేడులో కూడా శనివారం నాడు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి కురిచేడు నుండి పొట్లపాడు వెళ్లే దొనకొండ రోడ్డుపై ఏర్పడిన గుంతలను కంకర తో కూర్చి రోడ్డు రోలర్ పై మరమ్మత్తులను లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ విజన్ కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన మానవతావాదని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ఇబ్బందులు పడకుండా సుపరిపాలన అందించే ఒకే ఒక ముఖ్య మంత్రి మన నారా



చంద్రబాబు నాయుడు అని ఆయన ఆదేశాల మేరకు మన దర్శి నియోజకవర్గంలోని అన్ని రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రయాణికులకు సౌకర్యాలతో కూడిన రోడ్లను నిర్మించే బాధ్యతను తీసుకో వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి తో పాటుగా టిడిపి పార్టీ నాయకులు, డాక్టర్ లలిత్సాగర్ మాజీ శాసనసభ్యులు నార పుశెట్టి పాపారావు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య, ఆర్ అండ్ బి అధికారులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన మిస్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారి ఆదేశాల మేరకు సంతరావూరు, ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్ ప్యాచ్ వర్క్ పనులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాద వీరయ్య ,నాయుడు హనుమంతరావు లు మాట్లాడుతూ గుంతలు లేని రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడు



తున్నట్లు తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని సిమెంట్ రోడ్లు నిర్మాణమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యార్లగడ్డ లక్ష్మి, గుంజి వెంకటరావు, ఇంకొల్లు పట్టణ అధ్యక్షుడు మార్క్, నాయకులు దేవతోటి నాగరాజు వెంకటేశ్వర్లు సురేష్ వెంకట్రావు, తూమటి శ్రీను, కర్రి శ్రీను, రాజేష్ సునీల్, వీరస్వామి, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు డిసెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ నందు బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్, రెవిన్యూ శాఖలకు సంబంధించిన కేసులు సత్వరం పరిష్కారం అయ్యే విధంగా అధికారులు సహకరించాలని రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం సాయంత్రం రేపల్లె న్యాయస్థానం భవనం నందు డిసెంబర్ 14వ తేదీన జరిగే నేషనల్ లోక్ అదాలత్ నకు సంబంధించి రెవెన్యూ, మున్సిపల్, బిఎస్ ఎన్ఎల్, బ్యాంకు అధికారులతో సమావేశం అవగాహన కార్య క్రమం జడ్జి నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటే



శ్వర్లు మాట్లాడుతూ బ్యాంకు లావా దేవీలు సంబంధించి రుణాలు రికవరీ పెండింగ్ ఉన్న ఖాతాదారులు, మున్సిపల్. రెవిన్యూ శాఖలలో పరిష్కారం కాని రాజీ పడదగిన కేసులు, బిఎస్ఎన్ఎల్ నందు వినియో దారుల పరిష్కారం కానీ రాజీ పడదగిన కేసులను అప్పటికప్పుడే అదాలత్ నందు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# తెలుగుజాతి ఖ్యాతిని చాటుతున్న 'మన ఆంధ్ర'





**మొదటి పేజీ తరువాయి** సంస్కృతిని సాంప్రదాయాలను నేర్పించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను శాలు వాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం న్యూజిలాండ్ మంత్రి మిచెల్ వుడ్, న్యూజిలాండ్ పార్లమెంట్ సభ్యులు కార్లోస్ చియంగ్‌తో ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నరేంద్ర వర్మలు భేటీ అయ్యారు. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. అక్కడ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను, సంక్షేమ అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మద్దుకూరి దిలీప్ పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి, మరమ్మతులకు నిధులు మంజూరు:ఎమ్మెల్యే



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం గ్రామపంచాయతీలో మిషన్ పార్ట్ హెూల్ ఫ్రీ గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ద్వారక చర్ల సమీపంలోని కేజీబీవీ పాఠశాలవద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గుంతల మయమైన రోడ్లను మరమ్మతులు చేయకుండా విస్మరించటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అందుకోసమే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ రోడ్ల నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టడానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగానే కొమరోలు మండలంలోని రాజుపాలెం ద్వారకచెర్ల గ్రామాల సమీపంలో ఉన్న గుంతలమయమైన రోడ్డు మరమ్మత్తుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని,వాటి పనులను నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో మొత్తం గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ రోడ్ల మరమ్మత్తుల నిర్మాణం కార్యక్రమానికి గాను సుమారు మూడు కోట్ల 14 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని వీటన్నింటిని కూడా వెంటనే ప్రారంభించి నియోజకవర్గం అంతా ఎక్కడ ఆర్ అండ్ బి రోడ్డు గుంతలమయం కాకుండా మరమ్మత్తులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలియజేశారు. ఆర్ అండ్ బి డి ఇ అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల సంజీవ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రాజు పాలెం నాయకులు ఓబుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రం నాయుడు సేవలు మరువ లేనివి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: కేంద్ర మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు కింజారపు ఎర్రం నాయుడు రాష్ట్రానికి, దేశానికీ చేసిన సేవలు మరువ లేనివి అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్వర్గీయ ఎర్రం నాయుడు 12 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఎర్రం నాయుడు సమాన కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి ఎదిగి రాష్ట్రానికి దేశానికి ఎనలేని సేవ చేసారని అన్నారు. టిడిపి కార్యకర్తలకు, నేటి తరం యువ నాయకులకు ఆయన రోల్ మోడల్ అని, పార్టీ మహెూన్నత నేత సామాన్య ప్రజల శ్రేయస్సుకు అవిరళ కృషిని స్మరించుకుంటూ కింజరాపు ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.

# 4న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేడు ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. స్థానిక రామ్‌నగర్ రెండో లైన్‌లోని ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10గంటలకు ఒంగోలులో ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ప్రకాశం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరుగు జిల్లా సమీక్షా మండలి సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ ప్రారంభించిన కలెక్టర్




బాపట్ల మేజర్‌న్యూస్: రహదారులపై ప్రమాదాలు నివారించడానికి గుంతల రహిత కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ కార్యక్రమంలో భాగంగా బాపట్ల మండలం ఈతేరు వద్ద గుంతలు పూడ్చి రహదారి మరమ్మతు చేసే పనులను జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. రహదారులపై సుఖ ప్రయాణం జరగాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని కలెక్టర్ చెప్పారు. ఇందు కొరకు జిల్లాలో 319 కిలోమీటర్ల మేర రహదారులకు గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నట్లు వివరించారు. మరమత్తుల కొరకు బాపట్ల జిల్లాకు రూ.16 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో రాష్ట్రీయ రహదారులు ఆర్ అండ్ బి ప్రధాన రహదారులు, గ్రామాలలోని రహదారులకు మరమ్మతులు చేస్తామన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.24 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు.గుంటూరు - చీరాల రహదారి ఈతేరు నుంచి నాగరాజు కాల్వ వరకు 9 కిలోమీటర్ల పొడవున గుంతల పూడ్చి, తాత్కాలిక మరమ్మతులు చేయడానికి రూ.23 లక్షలతో పనులు చేస్తున్నామన్నారు. గుంతలతో వాహన చోధకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రజలు సుఖ ప్రయాణం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి గ్లోరియా, ఆర్ అండ్ బి ఈఇ గీతారాణి, డి అరుణ, తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పొగాకు సాగు తగ్గించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు ఎక్కువగా పొగాకు సాగు వైపు మొగ్గు చూపుతున్నారని పొగాకు సాగు తగ్గించుకోవాలని వ్యవసాయాధికారి ఎండి ఫరూక్ రైతులకు సూచించారు. మండలంలోని పోలవరం గ్రామంలో పొగాకు సాగుపై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొగాకు సాగు అధికంగా చేయటం వలన భూమి కోతకు గురై భూమిలో పోషకాలు తగ్గుతాయని, తద్వారా రాబోవు రోజుల్లో రైతులు సాగు చేసే పంటల్లో నష్టపోతారని తెలిపారు. పొగాకు సాగుకు ప్రత్యాయ నాయంగా ప్రభుత్వం మొక్కజొన్న పెసర శనగలు సబ్సిడీపై రైతులకు ఇవ్వటానికి ముందుకు వచ్చిందని తెలిపారు. పొగాకు సాగు ఎక్కువగా చేయటం వల్ల రాబోవు రోజుల్లో పంట అమ్మకాలపై అధిక ప్రభావం చూపిస్తుందని, ప్రభుత్వం పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా అపరాల సాగుపై అధిక ప్రాధాన్యత చూపుతుందని తెలిపారు. అపరాలను సబ్సిడీపై అందిస్తుందని తెలిపారు. రైతులు అపరాల సాగుపై మొగ్గు చూపాలని, పొగాకు సాగును తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, రైతులు పాల్గొన్నారు.

# 15శాతం రిజర్వేషన్ పంచుకొని 25శాతం రిజర్వేషన్ పెంచుకుందాం

### - రాష్ట్ర విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ 59 ఉప కులాలు అభివృద్ధి చెందాలంటే వర్గీకరణ ఒక్కటే మార్గం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ అన్నారు. విద్యార్థి యువజన జాగృతి ఆధ్వర్యంలో ఒంగోలులోని అంబేద్కర్ భవనం నందు నిర్వహించిన మాల మాదిగ విద్యార్థి యువజన ఆత్మీయ సమావేశంలో రాయపాటి జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి విద్యార్థి యువజన జాగృతి రాష్ట్ర కోఆర్డినేటర్ రెబ్బవరపు ప్రేమ్ కుమార్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు బత్తుల సుబ్రహ్మణ్యం అధ్యక్షులు వహించారు. అనంతరం రాయపాటి జగదీష్ మాట్లాడుతూ ప్రస్తుతం వున్న 59 ఉపకులాలకు 15శాతం రిజర్వేషన్ పంచుకొని 25 శాతం రిజర్వేషన్ పెంచుకుందాం అని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వర్గీకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే విడుదల చేయడంతో పాటు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోయువజన జాగృతి రాష్ట్ర కో ఆర్డినేటర్ రెబ్బవరపు ప్రేమ్ కుమార్, యువజన జాగృతి అధ్యక్షులు కొమ్ము రాజీవ్, పిల్లి మురళి, బత్తుల వెంకట్రావు, బండారు శేషగిరి, గంధం బెంజిమెన్, కరుణాకర్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత స్వప్నికకు ఘన సత్కారం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన కొండెపోగు స్వప్నిక తండ్రి లివింగ్సన్ (క్రోచెడ్స్) అల్లికలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన సంగతి మనకు తెలిసిందే. ఈ సందర్భంగా గిన్నీస్ బుక్ అవార్డు గ్రహీత స్వప్నికను మార్కాపురం మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఘనంగా సత్కరించి దుశ్శాలువాలతో, మెమొంటోళ్లతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బీ. జీవరత్నం, మార్కాపురం శాఖ ప్రెసిడెంట్ ఎం.ఏలియా, సెక్రెటరీ ఆర్.సంజీవరావు. కోశాధికారి యం.ప్రసాద్, రాష్ట్ర మెంబర్ సి.ఎస్. కుమార్, స్టేట్ మెంబర్ పందిటి కాశీరావు, గౌరవ అధ్యక్షులు ఆనోజ్ రావు, వైస్ ప్రెసిడెంట్ కొండయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో జి.జైపాల్, ఎంఈఎఫ్ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి కార్యవర్గ సభ్యులు స్వప్నిక కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని ఆమెను అభినందించారు.

## అన్ని వర్గాల ప్రజలకు స్థలం ఉపయోగకరం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొండేపల్లి రోడ్‌లోని సర్వే నెం.343ఎ నందలి 224.79 చ.మీ విస్తీర్ణం గల స్థలము విషయమై గత కొన్ని రోజులుగా మార్కాపురం పట్టణంలో వివధ రకాల పుకార్లు వ్యాపించినందున, ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు మార్కాపురం డి.ఎస్.పి  నాగరాజు, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదా బాబు, మార్కాపురం మున్సిపల్ కమీషనర్ కలసి సదరు స్థలంను సందర్శించి, అక్కడ ఉన్న హిందూ, ముస్లిం మత పెద్దలతో మాట్లాడగా వారు ఆ స్థలములో ఏ విధమైన ప్రార్ధనా మందిరాలు, ఇతర కట్టడములు చేయబోమని, ఆ స్థలముతో వారికి ఎలాంటి సంబంధము లేదని తీర్మానించి తెలిపినారు. కావున మార్కాపురం పట్టణంలోని ప్రజలకు తెలియచేయడం ఏమనగా, సదరు స్థలము విషయంలో ఎవరూ ఏ విధమైన ఆందోళనలు చెందవద్దని, ఆ స్థలమును ప్రభుత్వేతర కార్యక్రమాలకు కాకుండా, కేవలం  మార్కాపురం మునిసిపాలిటి ఆధీనములో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడగలమని, దీనికి సంబందించి ఎలాంటి పుకార్లను నమ్మవద్దని మార్కాపురం పోలీస్, మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు తెలియజేశారు.

## పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహుకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన రుద్రరాజు వెంకటరాజు అనసూయమ్మ దంపతుల కుమారుడు బెంగుళూరులో స్థిరపడిన సాఫ్ట్ వేర్ ఉద్యోగస్థుడు రుద్రరాజు మహేష్ రాజు కంప్యూటర్, ప్రింటర్ సమకూర్చి విద్యాభివృద్ధికి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఉపాధ్యాయుడు గుంటిమడుగు లక్ష్మీనారాయణ అధ్వర్యంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడుకు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యాభి వృద్ధికి దాతల సహకారం అభినందనీయమని కంప్యూటర్, ప్రింటర్ సమకూర్చిన రుద్రరాజు మహేష్ రాజుకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతు న్నట్లు విద్యాభివృద్ధికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరు చేయూత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు జి.లక్ష్మీ నారాయణ, షేక్ షరీఫ్, రంగస్వామి, సిబ్బంది ఉన్నారు.

## గ్రామీణ రోడ్లకు కొత్తరూపు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రకాశంలోని గ్రామీణ రోడ్లకు మోక్షం లభించనుంది. నిన్నటి వరకూ గుంతలు, మురుగుతో దర్శనమిచ్చిన మెటల్ రహదారుల రూపు మారనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పల్లె రహదారులను బాగుపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం నుంచి ఉపాధి హామీ నిధులు రాబట్టారు.పుల్లలచెరువు మండలంలో ఏ రోడ్డు చూసినా గుంతలే దర్శనమిస్తాయి. గత అయిదేళ్లుగా ఇదే దుస్థితి.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా గత పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వ విధాన నిర్ణయాలతో.. ఎట్టకేలకు పరిష్కారానికి ఆర్అండ్ బీ అధికారులు నడుం బిగించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం మానేపల్లి రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి గుంతలు పూడ్చడానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ రోడ్డు చూసినా గుంతలే దర్శనమిస్తాయి.అందులో పుల్లలచెరువు మండలంలోని రోడ్లు మరి అధ్వానంగా మారాయని అన్నారు.గత అయిదేళ్లుగా ఇదే దుస్థితి.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా గత పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వ విధాన నిర్ణయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయంతో ఆయన ఆదేశాలతో ఈ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, రెంటపల్లి సుబ్బారెడ్డి, మానపల్లి సర్పంచ్ చిన్నపురెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ నాయకులు, అధికారులు కూటమి నాయకులు  పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



కనిగిరి, మేజర్‌న్యూస్: నీటి సమస్య తల్లెత్తకుండా శాశ్విత పరిస్కారం చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా కొత్తపేటలోని 16,17 వార్డులలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ,కౌన్సిలర్లు పులి విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, దేవకి రాజీవ్‌లతో కలిసి పర్యటించారు. వార్డులలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. నీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని ప్రజలు తెలియ జేశారు. వెంటనే అధికారులను పిలిపించి సమస్య ను వివరి ంచి వెంటనే శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అన్ని చోట్ల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తున్నామని తెలిపారు. త్వరలో నీళ్లు సమృద్ధిగా పడే ప్రాంతాలను గుర్తిం చి బోర్లు వేసి పైపు లైన్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ కోటేశ్వ రరావు, కార్యదర్శులు తేజస్విని, లావణ్య, స్థానికులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా అంతర్గత రోడ్ల పనులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలో సీసీ రోడ్లను స్థానిక కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి మంజూరు చేసిన 65 లక్షల రూపాయల సిసి రోడ్లను నిర్వహిస్తున్న పనితీరును వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నాణ్యతగా వేయాలని కాంట్రాక్టుకు సూచించారు. అలాగే అతను దగ్గర ఉండి రోడ్డు పరిశీలించి నాణ్యతగా వేస్తున్నారని కాంట్రాక్టర్ పనిని తీరును బట్టి ఆయన ప్రశంసించాడు. గ్రామంలోని అన్ని సిసి రోడ్లను త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని కాంట్రాక్టు తెలిపారు.

## బెల్ట్ షాపులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు: ఎక్సైజ్ సీఐ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామాలలో బెల్ట్  షాపు లు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రవి హెచ్చరించారు.శనివారం స్థాని క ఎక్సైజ్ కార్యాల యంలో లిక్కర్ షాప్ లైసెన్సుదారులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగ రాజు, అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ విజయ,ఎక్సైజ్ సూపర్డెంట్ జి దేవదత్ ఆదేశాల మేరకు వేమూరు, కొల్లూరు, అమృతలూరు, చుండూరు మండలాల పరిధిలోని లిక్కర్ షాప్ లైసెన్స్ దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. లాటరీ పద్ధతి ద్వారా లైసెన్స్ పొందిన లిక్కర్ షాప్ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు పెట్టరాదు అన్నారు. షాపు ఏర్పాటుకు సంబం ధించి సంబంధిత షాపు బిల్డింగ్ పర్మిషన్, బ్యాంకు గ్యారంటీ పొందుపరిచి  పర్మినెంట్ లైసెన్స్ పొందాలన్నారు. నిబంధన లకు లోబడి వ్యాపారం చేయాలని, సమయపాలన పాటించా లని,బెల్ట్ షాపులు ప్రోత్సహించకుండా ఎమ్మార్పీ రేట్లకే మద్యం విక్రయించాలని తెలియజేశారు. నిబంధనలను అతిక్రమించి బెల్ట్ షాపులకు మద్యం విక్ర యిస్తే షాపు లైసెన్స్ రద్దు తో పాటు,బెల్ట్ షాపులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వేమూరు, కొల్లూరు మండలాల్లో కేసులు నమోదు చేసినట్టు గుర్తు చేశారు.లిక్కర్ షాప్ యజమానులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి  వ్యాపారం చేయాలని సిఐ రవి సూచించారు.

## రెండు ఇళ్లల్లో దొంగలు భీభత్సం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాలలో రెండు ఇళ్లల్లో చోరీకి పాల్ప డ్డారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పసువుల కోటేశ్వరరావు ఇంట్లో ఒక ఉంగరము, మూడు జతల మాటీలు, రెండు వెండి ఉంగరాలు చోరీ చేశారు. మరొక ఇంట్లో పొదిలి అనంత రాయుడు ఇంట్లో ఒక ఉంగరము, ఒక జత కమ్మలు ఆపహరించుకు పోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## టిప్పర్లను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ఒంగోలు వైపు తరలిస్తున్న మూడు టిప్పర్లను కె.రాజుపాలెం జంక్షన్ వద్ద ఎస్ఐ అంకమ్మ శనివారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యల నిమిత్తం ఒంగోలు మైన్స్ ఏడికి తెలిపినట్లు ఆయన తెలిపారు.



## చిమట కోటమ్మకు ఎమ్మెల్యే బూచేపల్లి నివాళి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామ సర్పంచ్ చిమట సుబ్బారావు తల్లి చిమట కోటమ్మ (పెద్దకర్మ) కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రకాశం మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, జి.మోషే, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, కోట వెంకట రామీరెడ్డి, పులి ప్రసాద్ రెడ్డి తదతరులు నివాళులర్పించారు.

## ఫోటోగ్రాఫర్‌కు రావూరి భరద్వాజ స్మారక బహుమతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో స్టార్ స్టూడియో ఫోటోగ్రాఫర్ గాత్రం బాలాజీ మోహనకృష్ణ తీసిన ఫోటోకు అంతర్జాతీయ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ స్మారక బహుమతి లభించింది. 'అంతర్జాతీయ ఫోటో జర్నలిజం డే' సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివ్, సంస్కృతి కమిషన్ సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన ఫోటోగ్రఫీ అండ్ ప్రదర్శన ఈ నెల 1వ తేది శుక్రవారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో అంతర్జాతీయ ఫోటో జర్నలిజం డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హైకోర్టు జడ్జి కే.మన్మధరావు చేతులమీదుగా గాత్రం బాలాజీ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేటపాలెం సహా ఫోటోగ్రాఫర్స్ అందరూ బాలాజీ మోహనకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

## కస్తూర్బా పాఠశాలలో వైద్య శిబిరం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేకంగా విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యగ్నిక్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులతో, పాఠశాల సిబ్బందితో పిల్లల ఆరోగ్య జాగ్రత్తల పట్ల ఏవిధంగా ఉండాలంటూ వైద్య సిబ్బంది విద్యార్థులకు తెలియజేశారు. వంట సిబ్బందితో భోజనాలు చేసేటప్పుడు వంట పాత్రలు శుభ్రంగా చేసి వంట చేయాలని అంతేకాకుండా పాఠశాలలో శుభ్రంగా ఉంచుతూ ఎప్ప టికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు గురించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యగ్నిక్, ఆశ కార్యకర్తలు, పర్యవే క్షణ సిబ్బంది భరత్, వెంకటేశ్వర్ రెడ్డి, మంత్రు నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీలకు ప్రత్యేక బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించాలి:కొమ్ము సుజన్‌మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నవంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే, ఎస్సీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ అన్నారు. శనివారం ఒంగోలులోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పరిపాలన ఐదేళ్ల ఎస్సీల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించడంలో ఆ ప్రభుత్వం విఫలం అయిందని దుయ్యబట్టారు. 2014-19 ఆర్థిక సంవత్సరంలో జీవో నెంబర్ 25 ద్వారా సంక్షేమ రంగాల్లో, జనాభా దామాషా ప్రకారం నిధులు, విధులు ఆయా వర్గ ప్రజలకు అందించిన విధంగానే ఇప్పటి టిడిపి కూటమి ప్రభుత్వంకూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, ఎస్సీల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలియజేశారు. ఎస్సీలలో ఉప కులాలతో కలిపి ఉన్న ఉమ్మడి జాబితాలలో ఉన్న జనాభా దామాషా ప్రకారం, సంక్షేమ పథకాలను అందించాలని సుజన్ తెలియజేసారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు దాటుతున్నప్పటికీ, ఎస్సీల అభివృద్ధి పై ప్రత్యేక కార్యచరణ రూపొందించటంలో జాప్యం జరిగిందని, సత్వరమే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధులు కేటాయిం చాల న్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే పాత పద్ధతిలో ఎస్సీ కార్పొరేషన్లను బలోపేతనం చేసి, వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరిపి దళిత నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీ రుణాలను, అదేవిధంగా ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి రుణాలను కూడా అమలయ్యే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్యాగరాజు, బాలాజీ, రాజేష్, శేషారావు, యేసొబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీఐ




పొదిలి, మేజర్‌న్యూస్ : పొదిలి సర్కిల్ పరిధిలో మద్యం బెల్టు షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి సిఐ టి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సర్కిల్ పరిధిలోనికేటాయించిన వైన్స్ షాపులలో తప్ప, ఎక్కడ మద్యం అమ్మకాలు నిర్వహించినట్లయితే కేసులు నమోదు చేస్తామన్నారు. అనధికార అమ్మకాలు సాగించే వారిపై గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## గుండ్లకమ్మ వంతెనపై నుంచి నీళ్లలో దూకిన ఇంటర్ విద్యార్థి

అద్దంకి మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ వంతెన పైనుంచి ఇంటర్ విద్యార్థి డి దుర్గాప్రసాద్(18) నీళ్లలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు.ఈ సంఘటన శనివారం సాయంత్రం తిమ్మాయపాలెం సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు పట్టణంలోని గరటయ్యకాలనీ 20వ వీధిలో నివాసముంటున్న డి శ్రీనివాసరావుకు ఇద్దరు సంతానం. రెండో కుమారుడు దుర్గా ప్రసాద్ స్థానిక ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి శ్రీనివాసరావు, సోదరుడు అశోక్ పండ్ల వ్యాపారం నిర్వహిస్తుంటారు. ఈ-నేపథ్యంలో శనివారం సాయంత్రం తిమ్మాయపాలెంకు చెందిన స్నేహితుడి నుంచి డబ్బులు వసూలు చేసుకొద్దామంటూ సోదరులిద్దరూ ద్విచక్రవాహనంపై బయల్దేదారు. గుండ్లకమ్మ వంతెన చివరకు రాగానే మనసు మార్చుకున్న దుర్గాప్రసాద్ ఇంటికి వెళదామని సోదరుడికి సూచించారు. దీంతో ద్విచక్రవాహనం నెమ్మదించిన క్షణాల్లోనే అమాంతం ద్విచక్రవాహనం దిగి వంతెనపై నుంచి నీళ్లలోకి దూకాడు. విషయం అర్థం కాక సోదరుడు అశోక్ నిర్ఘాంతపోయాడు.కేకలు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రంగం లోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ శనివారం సాయంత్రానికి ఆచూకి లభ్యం కానట్లు ఎస్ఐ సీహెచ్. ప్రవీణ తెలిపారు.

## డిడిఆర్సీలో దళిత సంక్షేమ నిధులపై చర్చించాలి:నీలం నాగేంద్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నవంబర్ 4న జరిగే ప్రకాశంజిల్లా డీడీఆర్సి సమావేశంలో దళిత సంక్షేమ నిధులపై ప్రజా ప్రతినిధులు చర్చించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీల నుంచి ఎస్సీ ఎస్టీ ఇయర్ మార్క్ ఫండ్స్ కలెక్టర్ అకౌంటుకు జామ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల్లో దళితులు పట్ల వివక్ష నిర్లక్ష్యంగా మారి ఇయర్ మార్క్ ఫండ్స్ సాక్షాత్తూ కలెక్టరు అకౌంట్‌కే బదిలీ చేయకుండా అడ్డు పడుతోందన్నారు. గతంలో కలెక్టర్ దగ్గర ఉండే ఈ నిధులతో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ పేదలకు అత్య వసర సహాయం చేసిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎస్సీ ఎస్టీలకు దాడులు ఆగలేదని, ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయకుండా, ఎస్సీ ఎస్టీలకు దాడులు జరగటం లేదని కలరింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.

## 5న బండారు రామారావు 48వ వర్ధంతి సభ విజయవంతం చేయండి

### శ్రీరామ నాట్యమండలి అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కీర్తిశేషులు బండా రామారావు 48వ వర్ధంతి సభ ఈనెల 5వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని శ్రీరామనాట్యమండలి ప్రాంగణంలో గల బండారు రామారావు విగ్రహం దగ్గర జరుగును అది అభిమానులు అందరూ విజయవంతం చేయాలని శ్రీరామరాట్యమండలి అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం స్థానిక అంబేద్కర్ భవనంలో విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి యాదాల రాజశేఖర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో కీర్తిశేషులు బండా రామారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ బండారు రామారావు గారి కాంస్య విగ్రహానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కండే శ్రీనివాసరావు, మండలి ట్రెజరర్ ఉలిచి బాబురావు, మండల సభ్యులు పాలేటి కోటేశ్వరరావు, బత్తుల శేషయ్య, గడ్డం కృష్ణయ్య, బాబులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు గ్రానైట్ సమస్యలపై వినతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ సమస్యలను తెలుపుతూ బిజెపి నాయకులు పాత్రుని నాగార్జున వినతి పత్రం అందజేశారు. చీమకుర్తి మున్సిపాలిటీలో ఉన్నటువంటి గ్రానైట్ కార్మికుల సమస్యలూ క్వారీ యాజమాన్యం ఇబ్బందులు కరెంటు కోతలు సబ్సిడీ పైన త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది అలాగే రాబోవు రోజుల్లో వీలు చూసుకుని గ్రానైట్ క్వారీలను సందర్శించి ఇక్కడ కార్మిక యాజమాన్య సమస్యలను త్వరగా వచ్చిన పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున బిజెపి నాయకులు పాత్రుని నాగార్జున రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రని కోరారు.

## రిటైర్డ్ టీచర్, మాజీ జిల్లా బీఎస్పీ అధ్యక్షులు జగన్నాథం సంగీతరావు మృతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో రిటైర్డ్ టీచర్, మాజీ జిల్లా బిఎస్పి అధ్యక్షులు జగన్నాథం సంగీతరావు(96) అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. సంగీతరావు భౌతికాయాన్ని చీమకుర్తి మండల పెన్షన్ల సంఘం నాయకులు పూలమాలలు వేసి సంగీతరావుకు ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ సందర్భంగా మండల పెన్షనర్ల సంఘ నాయకులు మాట్లాడుతూ చీమకుర్తిలో పెన్షనర్ల సంఘం స్థాపనకు జగన్నాథం సంగీతరావు ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

నివాళులర్పించిన వారిలో చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ, నాయకులు షేక్ ఆజాద్, డేవిడ్, ఉప్పుతోళ్ల నారాయణ, గోపి, డి, సోమయ్య, బి వెంకటేశ్వర్లు, పి. వెంకయ్య, నాగేశ్వరరావు, డి.ఎలమంద, పి సుబ్బారావు చల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## పింఛన్ల పంపిణీలో చీమకుర్తి మున్సిపాలిటీ జిల్లాలో మొదటిస్థానం

### 99.20 శాతం పింఛన్లు పంపిణీ

### మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ



చీమకుర్తి,మేజరన్యూస్: చీమకుర్తి మున్సిపాలిటీలో 8 సచివాలయాల పరిధిలో పెన్షన్లు పంపిణీ 99.20 శాతంతో జిల్లాలో మొదటి స్థానంలో చీమకుర్తి మున్సిపాలిటీ నిలిచిందని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు. క్రిస్టియన్‌పాలెం సచివాలయ పరిధిలో 99.65 శాతం, రచ్చమిట్ట కాలనీ సచివాలయ పరిధిలో 99.51 శాతం, బంగారమ్మ తోపు సచివాలయ పరిధిలో 99.33శాతం, గాంధీనగర్ సచివాలయ పరిధిలో 99.32 శాతం, రెడ్డి నగర్ సచివాలయ పరిధిలో 99.14శాతం, కొత్త కుమ్మరిపాలెం సచివాలయ పరిధిలో 99.01 శాతం, విద్యానగర్ సచివాలయ పరిధిలో 99 శాతం, రామనగర్ సచివాలయ పరిధిలో 98.58 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 3న 33కె.వి లైన్ ఉప్పలపాడు నుండి మర్రిచెట్ల పాలేంలో పిఎంఐ వర్క్ జరుగుతుందని విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. కావున ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు మర్రిచెట్లపాలెమ్, ఆర్.ఎల్. పురం సబ్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రీయల్‌కు అనగా బూదవాడ, ఆర్.ఎల్.పురం పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలదు. పులికొండ మైలవరం బూసరపల్లి చినరావిపాడు బూదవాడ, పి నాయుడుపాలెం సబ్‌స్టేషన్ పరిదిలో పినాయుడుపాలెం. పిఎంపాలెం బండ్లమూడి మంచికలపాడు చీమల మర్రి వైగుడిపాడు, టిగుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఇంజనీర్ కోరారు.

## సింగరకొండలో 100 మంది హనుమాన్ మాల మండల దీక్ష స్వీకరణ



అద్దంకి మేజర్‌న్యూస్: శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా శనివారం షుమారు 100 మంది స్వామి వారి భక్తులు ఒంగోలు, దర్శి, పొదిలి, కందుకూరు, టంగుటూరు, రాజంపల్లి నుండి విచ్చేసి హనుమద్వ్రత మండలదీక్ష స్వీకరించినారు.కార్తీక మాసం మొదటి శనివారం కావటంతో భక్తులు విశేషంగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. షుమారు 1000 మంది భక్తులకు దేవస్థానము అన్నదాన భవనము నందు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## పశుగణనకు సహకరించాలి

### పశువైద్యాధికారులు అమూల్య, రాజలక్ష్మి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: 21వ అఖిలభారత పశుగణన ప్రక్రియకు సహకరించాలని కొనకనమిట్ల, పెదారికట్ల పశు వైద్యాశాలల పశువైద్యాధికారులు అమూల్య, రాజ్యలక్ష్మి కోరారు. గత 25వ తేదీ నుంచి పశుగణన కార్యక్రమం ప్రారంభమైందని, వచ్చే ఎడాది ఫిబ్రవరి 28తేది వరకు జరుగుతుందని పేర్కొన్నారు. సిబ్బంది,ఎన్యూమరేటర్ల ద్వారా గ్రామాల్లో పశు గణన నిర్వహించడం జరుగుతుందన్నారు. మేకలు, గొర్రెలు, బర్రెలు, దున్నలు, ఆవులు, ఎద్దులు, కోళ్లు, పెంపుడు కుక్కలను గణన చేయటం జరుగుతుందన్నారు. సిబ్బందికి ఎన్యూ మరేట్లకు సహకరించాలనివారు కోరారు.

## గోశాలకు తవుడుదాణా పంపిణీ



అద్దంకి మేజర్‌న్యూస్: పవిత్ర కార్తీక మాస ప్రారంభం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగంకొండ ఆధ్వర్యంలో రోటరీ మిత్రుల సౌజన్యముతో హరిహర గోశాలకు 3బస్తాలు తవుడు దాణా పంపిణీ చేయడం జరిగింది. గోశాలలోని గోవులకు తవుడుదాణా ఇవ్వటం ఎంతో మంచి విషయమని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అన్నారు.గోశాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందని కార్యదర్శి మురళీ సుధాకరరావు అన్నారు. గోమాతకి సేవ చేస్తే తల్లి తండ్రులకు సేవ చేసిన పుణ్య ఫలం దక్కుతుందని మలాది శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి ఆంజనేయులు, కొల్లిపర నాగయ్య, ఉరిటి శ్రీనివాసరావు, గుళ్ళపల్లి సుబ్రహ్మణ్యం,గోశాల నిర్వాహకుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న సేవలో మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర నియోజకవర్గ బీజేపీపార్లమెంట్ సభ్యులు, ప్రముఖ హీరోయిన్ హేమామాలిని, వారి కూతురు ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ ఈషా డియోల్‌లు ఉన్నారు. స్వామి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





## పేదల ఆరోగ్యానికి ఆర్ధిక భరోసా

**సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆరు మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. రూ.3,70,544లు విలువ గల చెక్కులను అందజేశారు. అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకున్న కావూరి భాస్కర్‌రెడ్డి, కె.కోటేశ్వరి, కె.శ్రీనివాసులు, జే.సుభాషిణి, డి.సునీత, ఎం.గణేష్‌లకు నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4న డిఆర్సీకి నివేదికలు సిద్దం చేయాలి

**పక్కా సమాచారంతో సమావేశానికి రావాలి**

**జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ప్రభుత్వం నుంచి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తెలియజేసేలా డి.ఆర్.సి సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ నెల 4వ వతేదీన జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన డి.ఆర్.సి సమావేశం ఉన్నందున శనివారం కీలకమైన శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిపై ఆరాతీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శాఖలలో జరుగుతున్న పనులను పూర్తి చేయడానికి, ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్ట్ పునరావాసం, జరీవన్ మిషన్, జిల్లాకు విత్తనాలు, ఎరువుల డిమాండ్-సరఫరా, ఇరిగేషన్ మరమ్మతులు, ఇతర నిర్మాణాలు, పెండింగ్ బిల్లులు, కొత్త ప్రతిపాదనలతో కూడిన వివరాలను సమగ్రంగా పొందుపరచాలని దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, సి.పి.ఓ డి.వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి. ఎస్.ఈ దేవానందం, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ అబూత్ అలీం, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, ఉద్యాన అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి పి.వి.రమణ, డి.ఎం. హెచ్.ఓ సురేష్ కుమార్, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, జి.జి. హెచ్. సూపిరింటెండెంట్ దుర్గాదేవి, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, గనుల శాఖ డి.డి. రాజశేఖర్, పంచాయతీరాజ్, మత్స్య శాఖ, పట్టు పరిశ్రమ, డ్వామా, ఆర్.డబ్ల్యు.ఎస్., పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

**500 సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళిక**

**త్వరలో ఊరూరా సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు**

**దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ క్రమబద్ధీకరించి దర్శి పట్టణ ప్రజలకు సుఖ ప్రయాణానికి పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆనంద వ్యక్తం చేశారు. శనివారం గడియార స్తంభం సెంటర్లో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల భద్రత ఆవశ్యకతను వివరిస్తూ ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం మన ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఆమె వివరించారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి వర్యులు పవన్‌కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ఇటీవల చేపట్టిన డ్రోన్ సమ్మిట్ ఫలాలు దర్శి వరకు చేరాయని ఆనంద వ్యక్తం చేశారు. దర్శి పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, అసాంఘిక శక్తులు చెలరేగకుండా దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాను అందించడం జరిగిందని ఆమె వివరించారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో ప్రజల భద్రత దృష్ట్యా దొంగతనాలు, దోపిడీలు, దౌర్జన్యాలు దాడులను నివారించే లక్ష్యంతో దర్శి నియోజకవర్గంలో 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివరించారు. జిల్లా ఎస్పీ దామోదర్ కి ప్రత్యేకంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. నానాటికి పెరుగుతున్న జనాభా రీత్యా దర్శి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు మేము కోరిన వెంటనే ట్రాఫిక్ ఎస్సైని ప్రత్యేకంగా నియమించటం జరిగిందని, ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్తున్నాను అన్నారు. ఏది ఏమైనా ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సుఖ ప్రయాణం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అయితే పోలీస్‌శాఖ కూడా ట్రాఫిక్ నిబంధనల పేరుతో టూ వీలర్, ఫోర్ వీలర్ వాహన దారులను కేసులతో ఇబ్బంది పెట్ట వద్దని ప్రజల్లో చైతన్యం కలిగించి మార్పు తేవాలని డాక్టర్ లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి సిఐ వై.రామారావు, ఎస్ఐ మురళీ, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీగిరిలో ఆకాశ దీపం ప్రారంభం

**- కార్తీక మాసానికి శుభ శ్రీకారం -**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పవిత్ర కార్తీక మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం రాత్రి ఆకాశ దీపాన్ని భక్తి శ్రద్ధలతో వెలిగించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలయ అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు ఆకాశ దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. పాపమనే చీకట్లను పారద్రోలి జ్ఞానమనే పున్నెపు వెలుగును ప్రసాదించే.. మోక్ష తీరాలకు చేరువ చేసే ఆకాశ దీపానికి భక్తులు భక్తితో అంజలించారు. కార్తీక మాసంలో ప్రతి రోజూ సాయంత్రం 6.30లకు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆకాశ దీపోత్సవం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.



## కార్తీక మాసం ప్రారంభంతో శివాలయంలో పోటెత్తుతున్న భక్తజనం

పొదిలి,మేజర్‌న్యూస్ : స్థానిక పార్వతి సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెల్ల వారు జాము నుంచి భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది. అయ్యప్ప దీక్ష పరులతో పాటు, మహిళలు పెద్దసంఖ్యలో స్వామి వారి దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేషంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా కార్తీకదీపాలు వెలిగించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారికి ఉదయం 3గంటల నుండి ప్రత్యేక అభి. షేకాలతో పాటు విశేష పూజలు అర్చకులు నిర్వహించారు. దేవస్థానానికి భారీగా భక్తులు చేరుకుని స్వామివారిని దర్శిం చుకొని భక్తులు పూజలు చేసారు. భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా చర్యలు చర్యలు చేపట్టిన దేవస్థానంఈవో తెలిపారు.



## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు సిద్ధార్థ పాఠశాల విద్యార్థి ఎంపిక



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని ముటుకుల సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో చదువుచున్న కె.వినోద్ రెడ్డి 8వ తరగతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14-17 క్యాటగిరి యోగా ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ యం. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ టి.అంజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యం.శివా రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ ఎ.మహేశ్వర్ రెడ్డి మరియు నరసింహా నాయక్ తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమం ఎస్.జి.ఎఫ్. జిల్లా కార్యదర్శి హజీరా బేగం పర్యవేక్షణలో ఈ నెల 1, 2వ తేదీలో నెల్లూరు జిల్లాలో దర్శి దగ్గర పాల్గొన్నారు. అండర్14 -17 విభాగం యోగా పోటీల్లో ప్రతిభ కనపరిచినందుకు రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ పోటీలకు కే.వినోద్ రెడ్డి ఎంపికయ్యారు.

## మద్యం షాపు నిలుపుదల చేయాలని ఎమ్మార్వోకు వినతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ఆధారంగా స్థానిక వేటపాలెం మెయిన్ రోడ్‌లో బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తున్నారని తెలిసి అక్కడ కాపురం ఉంటున్న స్థానికులకు ఇబ్బందికరమన్నారు. అందునా ఇరుకైన రోడ్‌లో పెడుతున్నందున ట్రాఫిక్ సమస్యలు కూడా ఉంటాయని, కూడలి సమీపంలో యువత, విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు బస్సు ఎక్కేందుకు వచ్చు ప్రాంతం కాబట్టి యువత పెడత్రోవ పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ మద్యం షాపును మరో చోటికి మార్చేందుకు ఆదేశాలు ఇవ్వాలని స్థానిక ప్రజలు మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందించడం జరిగింది.

## నూతన ఆర్.ఐ గా ఫణికుమార్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీల్లో భాగంగా భట్టిప్రోలు మండల రెవిన్యూ అధికారిగా తన్నీరు లీలా అరుణ ఫణి కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు భట్టిప్రోలు ఇన్ ఛార్జి ఆర్.ఐగా పనిచేసిన పి.శివరామకృష్ణ వెల్లటూరుకు బదిలీ కాగా అమృతలూరు మండలంలో ఆర్.ఐ విధులు నిర్వహి స్తున్న ఫణికుమార్ భట్టిప్రోలు మండలం ఆర్ ఐ బాధ్య తలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఫణికుమార్ కు కార్యాలయ సిబ్బంది,వీఆర్వోలు శుభాకాంక్షలు తెలిపారు.

## మంగళకుంట సర్పంచ్ పిన్నిక శారద మృతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగళకుంట గ్రామ సర్పంచ్ పిన్నిక శారద కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ హస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆదివారం స్వగ్రామం అయిన మంగళకుంటలో అం త్యక్రియలు జరుగుతాయనీ కుటుంబ సభ్యులు తెలిపారు.

## 4న స్కూల్ యూనిఫార్మ్స్‌పై మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో స్థానిక అమ్మ ఆశ్రమంలో స్కూల్ యూనిఫార్మ్స్‌పై మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ 4న సోమవారం నుండి ప్రారంభమవుతుందని పరిసర ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు తెలిపారు. వివ రాలకు చరవాణి నెంబర్ 9391620850కు సంప్రదించా లన్నారు.

# గుంతలు లేని రోడ్లు నిర్మాణంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: గుంతలు లేని రోడ్ల నిర్మాణం కోసం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం రేపల్లె నుండి తుమ్మల వెల్లే రోడ్డు కు మరమ్మత్తులు పనులకు కొబ్బరి కాయ కొట్టి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి, మంచి రోడ్లూ వచ్చాయని తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) మాట్లాడుతూ గత ఐదేళ్లలో రోడ్లను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రంలోని రోడ్లన్నీ నరకానికి రహదారులుగా తయారయ్యారని వీటన్నిటికీ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టారని తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్డు నిర్మా ణం చేపత్తనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్డు లేని వీధి అనేది లేకుండా చేస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో 24 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తారని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గం సుందరంగా తీర్చిదిద్దబోతున్నారని జిఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పంతాని మురళీధరరావు, నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లే రామాంజనేయులు, తెలుగుదేశం - జనసేన - బీజేపీ నాయకులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కారానికి సిపియం అధ్వర్యంలో చేపట్టనున్న ప్రజాపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం సిపియం మండలకమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో హనీఫ్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల విపరీతంగా పెరిగాయని ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల పెంపును అరికట్టడంలో విఫలమైనట్లు అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని విద్యుత్తుచార్జీల పెంపును విరమించుకోవాలని రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హామీఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నట్లు యువత కు ఉపాధి లేకుండా పారిశ్రామికవేత్తలకు లబ్ధిచేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజాసమస్యల పరిష్కా రం కోరుతూ ఈనెల 8వ తేది నుండి 15వ తేది వరకు ప్రజాపోరు కార్యక్రమాన్ని కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సయ్యద్ హనీఫ్ అన్నారు. ఈ సమావేశంలో సిపియం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, నాయకులు యస్.తిరుపతిరెడ్డి, యం.రత్నారె డ్డి, ఊసా రాజ్యలక్ష్మి, బి.యేసురత్నం, డి.తిరపతయ్య, పామూరు మండల కార్యదర్శి కె.మాల్యాద్రి పాల్గొన్నారు.

# విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రజా ప్రణాళిక ప్రచారం

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్, అభియాన్ నిధులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ వారి ఆధ్వర్యంలో విస్తరణ శిక్షణా కేంద్ర బాపట్ల పరిధిలో గల పూర్వ నాలుగు జిల్లాలకు సంబంధించిన ప్రజా ప్రణాళిక ప్రచారం(2024-25) ద్వారా పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక (2025-26) తయారీ ప్రక్రియకు సంబంధించిన జిల్లా స్థాయి టి ఓ టి ఎస్ శిక్షణలు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాల లో సీఈఓ జిల్లా పరిషత్, డి. పి.ఆర్. సి. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డిపిఓ ఆధ్వర్యంలో ఈనెల 05-11-2024 నుండి 06-11-2024 వరకు 07-11-2024 నుండి08-11-2024 వరకు రెండు బ్యాచ్యులుగా జిల్లాలో జరగబోతున్నవి అన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాలకు చెందిన శిక్షణ కేంద్రాలలో పైన చెప్పబడిన తేదీలలో టి ఓ టి శిక్షణలు నిర్వహించుటకు ఏర్పాటు చేయడమైనదని ఇందులో భాగంగా ప్రస్తుతం జరగబోయే రెండు బ్యాచ్ల ద్వారా జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, టి ఓ టి కె అందరూ ఎంపీడీవో లు, ఈవో పీఆర్డీస్, పంచాయతీ కార్యద ర్శులు కంప్యూటర్ ఆపరేటర్, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరై ఈ శిక్షణ పొంది తదుపరి ఈనెల 12-11-2024 నుండి16-11-2024 వరకు మండలాల్లో ప్రజాప్ర తినిధులకు అధికారులకు లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయి వరకు సరైన అవగాహన లభిస్తేనే,రాబోయే సంవత్సరపు ప్రణాళిక సక్ర మంగా తయారు చేయడం, అమలు చేయడం జరుగు తుంది. లేకుంటే కేంద్ర ఆర్థిక సంఘం నుండి రావలసిన నిధులు విషయంలో మనం వెనకబడే ప్రమాదం ఉంది అన్నారు. వీటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ చెందిన అధికారులు అబ్జర్వర్లుగా ఈ శిక్షణకు హాజరయ్యి పర్యవేక్షిస్తారు. ఈ శిక్షణలో ముఖ్యంగా గ్రామ మండల జిల్లా పరిషత్ స్థాయిలోని పంచాయితీలు2025-26 సంవత్సరానికి తయారు చేయవలసిన ప్రణాళికలను సమర్ధవంతంగా తయారు చేసి, తద్వారా పంచాయతీల అభివృద్ధికి కావలసిన నిధులు విడుదలలో సమస్యలు రాకుండా చూసుకునే విధంగా అవగాహన సాధించుటకు తోడ్పడే విధంగా నిర్వహించబడతాయి అని విస్తరణ శిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ ఒక ప్రకటనలో శనివారం తెలియజేశారు.

# ఎమ్మెల్యే ఏలూరికి బిజెపి పార్టీ ఎన్డీఏ కూటమి నేతలు కృతజ్ఞతలు



మార్టూరు, మేజర్‌న్యూస్: 16వ నంబరు జాతీయ రహదారిపై రాజుపాలెం, జొన్నతాళి క్రాస్ రోడ్ వద్ద అండర్ పాస్‌లు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకీ మార్టూరు మండల బిజెపి పార్టీ (ఎన్డీఏ కూటమి) నలమాల తిరుపతిరావు, నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మార్టూరు మండల బిజెపి పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ఏలూరి కృషితో నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ 16) నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ రెండు క్రాస్ రోడ్డుల వద్ద అండరుపాస్ నిర్మాణానికి రూ.5.66.58,69,249 నిధులు మంజూరు చేశారని తెలిపారు. విజయవాడ నుంచి ఒంగోలు మధ్య జాతీయరహదారిపై మార్టూరు మండల పరిధిలో అండర్ పాస్ లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని ఎమ్మెల్యే ఏలూరి తర్వాత నేషనల్ హైవే అథారిటీస్ అండర్ పాసులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుపతిరావు, గుంటూరు శంకరరావు, దారా సురేష్ ఉప్పలపాటి అచ్చుత రామరాజు, చెరుకూరి సుబ్బారావు, గుంటూరు హనుమంతరావు, దారా అనిల్, ఎడ్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి నిత్యవసర వస్తువుల పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని ముక్కర నెమలిరెడ్డి జ్ఞాపకార్థం వాళ్ళ కుమారుడు శివారెడ్డి మానసిక వికలాంగుల స్కూలుకు, సంజీవని ఆశ్రమం, అమ్మ ఆశ్రమంకు బియ్యం, చింతపండు అన్ని వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, కాశిరెడ్డి, శివారెడ్డి, గిరి, తిరుపాల్రెడ్డి, మల్లారెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ నారాయణరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## పూడిక తీసి నెల రోజులైనా పట్టించుకోని అధికారులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నల్లబండ బజారు పాములపల్లే రోడ్ సెయింట్ పాల్ స్కూల్ దారి నియర్ బ్రిడ్జి దగ్గర కాలువ పూడిక తీసి ట్రాక్టర్ తో పూర్తిగా తరలించ కుండా రోడ్ మీద పక్కకు జెసిబితో తోసి కాలం గడుపుతున్న తీరు చుట్టు ప్రక్కల ఉన్న కుటుంబీకులు దోమల బాధతో నరక యాతన పడుతున్నా పట్టించుకోని అధికారులు. కాలువ పూడిక తీసి నెల రోజులు దాటిపోయినది. అనేక పర్యాలు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదు ఇప్పటికీ అయినా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పల్లె నిద్రతో నేరాల నియంత్రణ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాపట్లజిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశానుసారం వేమూరు మండలం పెనుమర్రులో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. సచివాల యం వద్ద సిఐ పి.ఆంజనేయులు నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, నేరాలు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పల్లె నిద్రతో నేరాలను నియంత్రించవచ్చునని అన్నారు.నేర సంబంధిత సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు లేదా 100,112 నెంబర్లకు కాల్ చేసి చెప్పాలని సూచించారు. గంజాయి,మద్యం రవాణా,క్రయ విక్రయాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి బస చేశారు. కార్యక్రమంలో పెనుమర్రు ఉప సర్పంచ్ ఇవి రాజు,టిడిపి నాయకులు మన్నే వేణుగోపాలకృష్ణ ,మహిళా పోలీస్ డి లావణ్య గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ పేరుతో జనసేనా అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు డొక్కా సీతమ్మ పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిరుపేదలకు నిత్యం అన్నదానం చేసి ఆంధ్ర అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ గొప్ప మహనీయురాలని మందపాటి కిషోర్ అన్నారు. ప్రవాసాంధ్రుడు జనసేన పార్టీ పర్చూరు నియోజికవర్గ నాయకుడు, మన్నే శ్రీకాంత్ సొంత నిధులతో వారంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇలాంటి ఆలోచన పవన్ కళ్యాణ్ కి రావడం ఎంతో సామాజిక స్పృహ ఉంటే కానీ అన్నదాన కార్యక్రమానికి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నామకరణం చేయగలరని దీనిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీడీపీ, జనసేన, బిజెపి కలిసి ఉమ్మడిగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపిస్తున్నారని అన్నారు. డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాసం పూజలు ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా శనివారం మండలంలోని శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం, సి.ఎస్.పురం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం అదేవిధంగా పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానంలలో కార్తీక మాసం పూజలు అర్చకులు వేదమంత్రాలమధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఎస్.పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో వేకువజామున చంద్రమౌళీశ్వర స్వామికి పంచామృత, రుద్రాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శ్రీకామాక్షి అమ్మవారికి కుంకుమార్చన పూజలుచేశారు. ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు సాయంత్రం అర్చకులు యం.ప్రసాద్ శర్మ అధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి అనంతరం కార్తీకజ్యోతి వెలిగించారు. ఆయా దేవస్థానంలలో జరిగిన పూజా కార్యక్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆరోగ్యం పట్ల విద్యార్థులు శ్రద్ధ వహించాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్యం పట్ల విద్యార్థులు శ్రద్ధ వహించాలని అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు అన్నారు. శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఆహార నియమాలు, పరిశుభ్రతల నుంచి అవగాహన కార్యక్రమం నిర్వహించి, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. అనంతరం కంటి చూపు పరీక్షలు నిర్వహించి వారికి సరిపడే కళ్ల జోళ్లను సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యం.కోటేశ్వరరావు, కార్యదర్శి యం.సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఐ.ఆంజనేయులు, డా.కే.సుబ్రహ్మణ్యం,షేక్ ఖాజా హుస్సేన్, డా.సాయి ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, డీన్ రాఘవ, ఎఓ శేషగిరిరావు, ఇంచార్జీ రాజ్యలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రధాన రహదారుల ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు ప్రధాన రహదారుల వెంబడి మున్సిపల్ స్థలాలను ఆక్రమించి కట్టడాలు నిర్మించారు. రహదారులు విస్తరణలో భాగంగా మున్సిపాలిటీ కమీషనర్ డానియెల్ జోసఫ్ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ అధికారులు బొడ్డు చావిడి కూడలి వద్ద ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. అక్రమ కట్టడాల తొలగింపును స్థానికులు అడ్డుకున్నారు .దింతో మున్సిపల్ అధికారులు స్థానికుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మున్సిపల్ కమీషనర్ డానియెల్ జోసఫ్, ఎస్సై టి.శ్రీరామ్‌లు పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానికులకు సర్ది చెప్పడంతో గొడవ సద్దు మణిగింది. అనంతరం యధావిధిగా అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించారు.

# ఘనంగా శ్రీ చైతన్య స్కూల్‌లో హెల్దీ ఇండియా




మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీ చైతన్య పాఠ శాల వారు, రోటరీ క్లబ్ వారి సహకారంతో 'హెల్దీ ఇండియా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కు కంటి వైద్య నిపుణులు డాక్టర్. శ్రీ కొర్రపాటి సుబ్రహ్మణ్య ంచే కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. అదే విధముగా విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జంక్ ఫుడ్ వలన వచ్చే వ్యాధులు గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జి.యం ఎన్.అ ంజయ్య, ఆర్.ఐ జి.అప్పాజీ, ప్రిన్సిపాల్ కె. సంపత్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీ.కె.శ్రీనివాసరావు, ఏ.ఓ. ఈ. శేషగిరిరావు, డీన్ రాఘవ, ఇన్చార్జి రాజ్యలక్ష్మి, రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ.కోటేశ్వరరావు, సెక్రటరీ సాంబశివరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదాన వేడుకలు ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏండ్లూరులో అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శనివారం గ్రామ ఉపసర్పంచ్ గురు స్వామి కుంచాల అంజయ్య, వెంకట మారుతీ దేవి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప తదితర మాలలు ధరించిన భక్తులకు అన్నదాన వేడుకలను ప్రారంభించారు. గురు స్వామి కుంచాల అంజయ్య ఆధ్వర్యంలో రెండవ ఏడాది అయ్యప్ప స్వాములకు ఈ అన్నదాన వేడుకలను నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుండి గురు స్వామి అంజయ్య అయ్యప్ప మాలను ధరిస్తున్నారు. మొదటి రోజున అయ్యప్ప, భవాని, గోవిందా, శివమాలలు ధరించిన సుమారు 100 మంది భక్తులు అన్నదాన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ నెల 2న ప్రారంభమైన ఈ అన్నదాన వేడుకలు కార్తీక మాసం ముగింపు డిసెంబర్ ఒకటో తేదీన ముగియనున్నారు. ఈ కార్యక్రమంలో ఏండ్లూరు సర్పంచ్ ఎస్.పుల్లయ్య, ఎంపీటీసీ కే.వెంకటేశ్వర్ రావు, గురుస్వాములు ఎల్.రామాంజనేయులు, జి అశోక్, మాలలు ధరించిన గ్రామ నాయకులు కే.లక్ష్మయ్య, కే.సుధాకర్, ఏ.సురేష్, డి.కిషోర్, నాని, కుంచాల మల్లయ్య, కామేపల్లి సతీష్, దాసరి రవికుమార్ తదితరులు అయ్యప్ప స్వాముల ఈ అన్నదాన వేడుకల్లో పాల్గొన్నారు.

# చిలుకూరుపాడులో రైతులకు పొగాకు పంటపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరు పాడు గ్రామంలో రైతులకు గ్రామస్థాయిలో పొగాకుకి బదులుగా పత్య మాయ పంటలకు సాగు గురించి అంశంపై శిక్షణా కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి యుగేందర్ రెడ్డి మాట్లాడు తూ పొగాకు పంటకు పత్య మాయ పంటలు చేసుకోవాలని అపరాల సాగును పెంపాదించుకోవాలని ఆయన సూచిం చారు. ఆహార ఉత్పత్తులను ప్రస్తుత జనాభాకి సరిపడ అందించాలంటే అపరాలు చిరుధాన్యాలు సాగు గణనీయంగా వెంబడించుకోవాలని ఆయన రైతులకు ఈ శిక్షణలో సూచించారు. పంటలలో విత్తే రోజు నుండి కోత దశ వరకు అవసరమైన మేలైన విత్తనం ఎంపిక విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ చర్ల గురించి విపులంగా వివరించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు. అంతేకాక ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఏ ఏ పంటలకు ఎంతెంత భీమా ప్రీమియం చెల్లించాలో అనే విషయాలను గురించి రైతులకు వివరించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని జంగంగుంట్ల సమీపంలో వేగంగా వెళుతూ కారు బైకు ఢీకొని బైకుపై వెళుతున్న వ్యక్తి మృతి. కంభం ఎస్సై నరసింహారావు కథనం ప్రకారం కంభం మండలం కందులాపురం గ్రామానికి చెందిన చేగిరెడ్డి ఈశ్వరరెడ్డి (వయస్సు 65 సంవత్సరాలు)ద్విచక్ర వాహనంపై కంభం వస్తుండగా కంభం నుండి మార్కాపురం వెళ్తున్న కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్ర వాహనదారుడు ఈశ్వరరెడ్డి కి తీవ్రగాయాలు కాగా వెంటనే అంబులెన్సు ద్వారా కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఈశ్వరరెడ్డి మరణించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## జూదాలు ఆడిన, నిర్వహించిన కఠిన చర్యలు: ఎస్సై నాగరాజు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండ లంలోని ఏ గ్రామంలో నైనా జూదాలు ఆడిన, నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటా మని, కేసు నమోదు చేసి జైలుకు పంపిం చడం జరుగుతుందని ఎస్సై వై. నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం జూదరులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నలుగురు జూదరులపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసిల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. మరొక సారి జూదం ఆడిన, నిర్వహించిన రూ 5.00 లక్షలు జరిమానా విధించడం జరుగుతుంది ఎస్సై అన్నారు.

## డోక్రా యానిమేటర్లకు వాలంటీర్లగా ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్ కొల్లూరు మండలంలోని డ్వాక్రా యానిమేటర్ల కు వాలంటీర్లుగా ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన కొల్లూరు మండల సమైక్య నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపిఎం గాలి రాము అధ్యక్షత వహించారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**- ఎస్సై మాధవరావు**




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం క్రాస్ రోడ్డులో వాహనదారులను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదా రులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నా యని ప్రతి ఒక్కరూ మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. అనంతరం వాహన పత్రాల తనిఖీ చేసి ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ రోజు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లిలో వ్యవసాయ శాఖ కాలనీ నందు గ్రామీణ యువతీకి నైపుణ్యతలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై నాలుగో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు ఆత్మ డీపీడీ సుబ్రహ్మణ్యేశ్వరరావ్ అధ్యక్షతన ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ యువత ఈ శిక్షణలో అధికారులు చెప్పిన ప్రకృతి వ్యవసాయ శాస్త్రీయ పద్ధతులను ప్రయోగాత్మకంగా చూసి నేర్చుకుని మీకు మీరే భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ కషాయాల విక్రయ కేంద్రం పెట్టుకుని ఆదిగా పరిపుష్టిని పెంచుకోవాలని ఈ సందర్భంగా ఈ శిక్షణను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జలవనుల కేంద్రం సమన్వయకర్త ఎన్.రామ్మోహన్రావు మాట్లాడుతూ ఎన్పిఎం షాపులు ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.